## ఓం శాంతి

## నిమిత్త టీచర్లు మరియు బ్రాహ్మణ కుల భూషణ సోదరీ సోదరులకు మధుర స్మృతి పత్రము (11-8-16)

ప్రాణప్రియులైన అవ్యక్త బాప్‌దాదాకు అతి అల్లారు ముద్దు పిల్లలు, సదా బేహద్దు సేవల ఉల్లాసములో ఉండేవారు, స్మృతి మరియు సేవల బ్యాలెన్స్‌ద్వారా బాప్‌దాదా మరియు మొత్తము పరివారముల బ్లెస్సింగులు తీసుకునేవారు, సదా బ్లిస్‌ఫుల్ జీవితమును అనుభవము చేసేవారు, నిమిత్తులుగా అయిన టీచరు అక్కయ్యలు మరియు దేశ విదేశములలోని బ్రాహ్మణ కుల భూషణులైన సోదరీ సోదరులు ఈశ్వరీయ స్నేహ సంపన్నమైన మధుర స్మృతిని స్వీకరించండి.

పిదప సమాచారమేమనగా – మీరందరూ మీ శ్రేష్ఠ స్థితిని తయారుచేసుకోవటంతోపాటు రాత్రింబవళ్ళు అనంతమైన సేవలలో తత్పరులై ఉండే ఉంటారు. భారతదేశములో అయితే రక్షాబంధనము మరియు జన్మాష్టమి పండుగుల నాడు సేవల అట్టహాసం చాలా ఎక్కువగా ఉంటుంది. డ్రామా భావి ప్రమాణంగా నేనుకూడా కొంత కాలము కొరకు లండన్‌కు వచ్చాను. ఇక్కడ కూడా చాలామంది బాబా పిల్లలతో మిలనము జరుగుతూ ఉంది. టీచర్ల రిట్రీట్ మరియు రక్షాబంధన కార్యక్రమములు కూడా జరుగుతూ ఉన్నాయి.

మధురమైన బాబా అయితే మనందరి కొరకు ఫరిస్తా ప్రపంచాన్ని తయారుచేసి ఉంచారు. బిడ్డా, ఇక్కడ సేవ పూర్తి చేసుకుని నా వద్దకు వతనములోకి వచ్చేసెయ్యి, ఎప్పుడైనా కొంచెము కిందమీద అవటం చూసినట్లయితే పైకి వచ్చేసెయ్యి, ఇక్కడ క్రింద ఎక్కడ ఉంటావు ఎందుకంటే ఇప్పుడు భూమిపై కాలు పెట్టే సమయము కాదు అని అంటారు. జ్ఞానములోకి రావటంద్వారా జీవితములో చాలా పెద్ద రాయల్టీ మరియు రియాల్టీ వచ్చాయి. తోడుగా సాక్షిగా అయ్యి చూసే ట్రైనింగ్ ఏదైతే బాబా ఇచ్చారో, అది కూడా చాలా సహాయము చేస్తుంది. సాక్షిగా ఉండటంద్వారా బాబా నా సహచరుడు అన్న ఈ అనుభవము చాలా మంచిగా జరుగుతుంది. చాలా సులభమైన రాజయోగము, కష్టమే లేదు.

పరస్పరము తోడుగా ఉంటూ, సేవ చేస్తూ దేహభానమునుండి అతీతంగా ఉన్నట్లయితే బాబాకు ప్రియమైనవారుగా అయిపోతారు మరియు ఇతరులనుండి కూడా ప్రేమ లభిస్తుంది అని కేవలము దీనినే అంటారు. అందరు కూడా పరస్పరములో ఒకరినొకరు ప్రేమదృష్టితో చూసుకుంటూ ప్రేమించండి. ఉన్నతమైన స్వమానములో ఉంటూ అందరినీ గౌరవించినట్లయితే అందరి మనసులనుండి వాహ్ బాబా వాహ్! అన్న మాటలు వెలువడుతాయి. ఎందుకంటే జ్ఞానము మనల్ని యోగయుక్తులుగా తయారుచేస్తుంది, ధారణపై ధ్యాస పెట్టేటట్లు చేస్తుంది, కనుక అందులో సేవ ఉండనే ఉంటుంది. పురుషార్థములో నిర్లక్ష్యులుగా లేక సోమరులుగా అయ్యేలా సేవలో బిజీ అవ్వకండి. సేవ భాగ్యము. బాబా చాలా మంచి సేవకు అవకాశాన్ని ఇచ్చారు. ప్రపంచములోని ప్రతి మూలలోనూ బాబా ఏవిధంగా సేవ చేయిస్తూ ఉన్నారు! సేవ అంటే ఏంటి? హే ఆత్మా, నువ్వు ఎవరివి, ఎవరికి చెందినదానివి మరియు ఏం చేస్తున్నావు? సహజము కదా! అర్థకల్పమైతే ఎటువంటి శ్రమా చెయ్యరు. సత్యయుగములోని సూర్యవంశీయులు సుఖంగా ఉంటారు. దానికి ముందు ఇప్పుడు బాబా పిల్లలు బ్రాహ్మణులుగా ఉన్నారు కనుక మన స్వభావము మామూలు మనుష్యుల వంటిది కాదు ఎందుకంటే వైకుంఠములోకి వెళ్ళేందుకు ముందే పరంధామమైన శాంతిధామమునకు వెళ్ళాలి అని మన మనసు మరియు బుద్ధిలో ఉంది.

సంగమయుగములో బాబా ఏదైతే టైమ్‌టేబుల్‌ను తయారుచేసి ఇచ్చారో, అది ఉండటము చాలా తప్పనిసరి, దానివలన చాలా లాభము కలిగింది. ఒకటేమో అమృతవేళ, మరల సాయం సమయములలో ఎవరైతే సంగఠనలో కూర్చుంటారో వారు పూర్తిగా నిండుగా అయిపోతారు. వారికొరకు సంతోషము వంటి మందు లేదు, మొత్తము జీవితమునుండి చింత, దిగులునుండి బాబా దూరం చేసేసారు. చింత అంటే ఏమిటి అన్నదే తెలియకుండాపోయింది. బాబా మాకు ఎటువంటి పాలన ఇచ్చారంటే మాకు ఈ కలియుగ ప్రపంచపు వ్యక్తులు లేక వైభవాల ఆధారము అవసరము లేదు. సంగమయుగ జీవితములో చాలా మంచి తోడును ఇస్తారు అన్న విశ్వాసము. నిశ్చయబుద్ధి ఉన్నట్లయితే విజయము నిశ్చితము, కనుక నిశ్చింతులుగా ఉంటాము. నియమాలు, మర్యాదలపై నడిచేవారిని, బాబా ఆజ్ఞలను పాలన చేసేవారిని బాబా ఎంత ప్రేమ చేస్తారు! అంతేకాక దయ, కృప మరియు క్షమాభావనలద్వారా ఇంతటి భాగ్యమును తయారుచేసుకోవటములో తోడును కూడా ఇస్తారు. చెప్పండి, ఇటువంటి అనుభవమే కలుగుతుంది కదా! అచ్ఛా!

మీ అందరికీ స్నేహభరిత ప్రియస్మృతులు, చాలా మంచి సుందర-సుందరమైన రాఖీలు మరియు కార్డులు వచ్చాయి. అందరూ హృదయపూర్వక ఆశీర్వాదాలతోపాటు పదమాగుణాలుగా ప్రియస్మృతులను స్వీకరించండి. అచ్ఛా- అందరికీ ప్రియస్మృతులు.....

ఈశ్వరీయ సేవలో

జానకిదాది

# అవ్యక్త ప్రేరణలు

## "సమర్పణత ద్వారా సంపూర్ణత"

1. సర్వ సమర్పణము అనగా దేహ భానము నుండి కూడా సమర్పణ. కనుక దేహభానమును పోగొట్టుకుని, దేహ అభిమానము నుండి కూడా సంపూర్ణ సమర్పణ, దేహ సంబంధాలు మరియు మనసు సంకల్పాల నుండి కూడా సమర్పణ – సర్వ సమర్పణమయ జీవితము అని అప్పుడే అంటారు. ఎవరైతే సర్వ త్యాగులుగా, సర్వ సమర్పణ జీవితము కలవారిగా ఉంటారో వారిదే సంపూర్ణ స్థితి అని గాయనము చెయ్యబడుతుంది.

2. ఎవరైతే ప్రతి శ్వాసలో స్మృతిలో ఉంటారో వారినే సర్వ సమర్పణులు అని అంటారు. ఒక్క శ్వాస కూడా విస్మృతి కలిగినదిగా ఉండకూడదు. ప్రతి శ్వాసలో స్మృతి ఉండాలి మరియు ఎవరైతే ప్రతి శ్వాసలో స్మృతిలో ఉంటారో వారిలో సహనశీలతా గుణము తప్పకుండా ఉంటుంది. వారి ముఖముపై నిర్బలత ఉండదు. ఎలా చెయ్యాలి, ఏమవుతుంది అనే మాటలు ఏవైతే అప్పుడప్పుడు నోటినుండి వెలువడుతుంటాయో అవి నిర్బలతకు చెందినవి, అవి కూడా వెలువడవు.

3. పాండవసేన సంపూర్ణ సమర్పణ సర్టిఫికేట్ తీసుకోవాలి ఎందుకంటే కరిగిపోయి మరణించారు అని పాండవులకే గాయనము ఉంది. పర్వతాలపై కాదు కానీ ఉన్నత స్థితిలో కరిగిపోయి స్వయమును కింది స్థితినుండి పూర్తిగా పైన అనగా అవ్యక్తస్థితి ఏదైతే ఉందో అందులో కరిగిపోయారు అనగా ఆ అవ్యక్త స్థితిలో సంపూర్ణతను ప్రాప్తి చేసుకున్నారు.

4. సంపూర్ణ సమర్పణ అనగా తనువు–మనసు–ధనము మరియు సంబంధము, సమయము అన్నింటిలో అర్పణ. ఒకవేళ మనసును సమర్పణ చేసుకున్నట్లయితే మనసును శ్రీమతము లేకుండా ఉపయోగించలేరు. తనువు మరియు ధనములను శ్రీమతము అనుసారంగా ఉపయోగించటమైతే సహజము కానీ మనసు శ్రీమతము లేకుండా ఒక్క సంకల్పము కూడా ఉత్పన్నము చేయకూడదు – ఇటువంటి స్థితినే సమర్పణ అని అంటారు. ఒకవేళ మనసు సంపూర్ణ సమర్పణమైనదిగా అయినట్లయితే తనువు–మనసు–ధనము–సమయము–సంబంధాలు అన్నీ అతి త్వరగా ఆ వైపే ఉంటాయి. కనుక ముఖ్యమైన విషయము మనసును సమర్పణ చెయ్యటము అనగా వ్యర్థ సంకల్పాలు, వికల్పాలను సమర్పణ చెయ్యటము.

5. సంపూర్ణ సమర్పణ కలిగినవారి మనసులోకి బాప్‌దాదా గుణాలు, కర్తవ్యము మరియు సంబంధాలు తప్ప ఇతరమైనవేమీ రానే రావు. మీరు దేనినైతే సమర్పణ చేసేసారో ఇక అది మీ వస్తువుగా ఉండదు. ఎవరికైతే ఇచ్చారో వారిది, కనుక వారి వస్తువును మీరు మీ కార్యములో ఉపయోగించుకోలేరు. ఒకవేళ శ్రీమతముతోపాటు మన్మతము, దేహ అభిమానత్వపు మతము, శూద్రతనముల మతమును వాడినట్లయితే కర్మాతీత స్థితి లేక అవ్యక్త స్థితి సదా ఏకరసంగా ఉండజాలదు.

6. ఎవరైతే సంపూర్ణ సమర్పణులుగా అవుతారో వారి వృత్తి–దృష్టి శుద్ధమైపోతాయి. దృష్టి మరియు వృత్తిలో ఆత్మికత వస్తుంది అనగా దృష్టి–వృత్తి ఆత్మికత కలిగినవిగా అవుతాయి, శరీరాన్ని చూడరు కనుక శుద్ధమైన, పవిత్రమైన దృష్టి ఏర్పడుతుంది.

7. బాబా వామనుని(చాలా చిన్న రూపములో) అవతారములో వచ్చి మాయ అనే బలినుండి మూడు అడుగులలో సర్వస్వమునూ తీసేసుకున్నాడు అనగా సంపూర్ణ సమర్పణునిగా తయారుచేసాడు అని మీ స్మృతిచిహ్నాన్ని శాస్త్రాలలో ఇలా చూపిస్తారు కదా! కనుక మాయ బలము ఏదైతే ఉందో దానినంతటినీ త్యాగము చెయ్యాలి.

8. మనసా, వాచ మరియు కర్మణల కొరకు మూడు విషయాలను గుర్తు పెట్టుకున్నట్లయితే సంపూర్ణ సమర్పణులుగా అవ్వనే అవుతారు. 1. మనసు కొరకు దేహ సహితంగా అన్ని సంబంధాలను త్యాగము చేసి మామేకం యాద్ కరో (నన్ను ఒక్కడినే స్మృతి చెయ్యండి). 2. హంస ఏవిధంగా ఎల్లప్పుడు ముత్యాలనే గ్రోలుతుందో అలా నోటినుండి సదా రత్నాలే వెలువడాలి, రాళ్ళు కాదు. 3. కర్మణ కొరకు దీనిని గుర్తుంచుకోండి – నేను ఏ కర్మ చేస్తానో నన్ను చూసి అందరూ అదే చేస్తారు, ఎవరు చేస్తారో వారే పొందుతారు. ఈ ముఖ్య విషయాలను గుర్తుంచుకున్నట్లయితే సంపూర్ణ సమర్పణతను అవినాశిగా తయారుచేసుకోగలరు.

9. మనసా, వాచ, కర్మణలకు సంబంధించి ఇప్పటివరకు పురుషార్థములో లోటు కారణంగా ఏదైతే నడుస్తూ వస్తుందో, దానిని బుద్ధిద్వారా పూర్తిగా మర్చిపోండి, ఇప్పుడు నూతన జన్మ అన్నట్లుగా ఉండాలి. పురుషార్థములో బలహీనతకు సంబంధించిన విషయాలు ఏవైతే ఉన్నాయో వాటన్నింటినీ ఇక్కడనే వదిలి వెళ్ళాలి. సంపూర్ణ సమర్పణత కలవారుగా అయిపోయినప్పుడు ఇలానే ఆలోచించాలి – దానముగా ఇచ్చేసిన వస్తువు, ఒకవేళ దానిని మరల స్వీకరించినట్లయితే దాని పరిణామము ఏమవుతుంది!

10. అన్నింటికన్నా ఎక్కువగా సమర్పణ అవ్వవలసింది – సంకల్పాలలో. ఎటువంటి వ్యర్థ సంకల్పమూ రాకూడదు. ఈ సంకల్పాల కారణంగానే సమయము మరియు శక్తి వ్యర్థమవుతాయి. కనుక సంకల్ప సహితంగానే సంపూర్ణ సమర్పణ అవ్వాలి. మనసులోని ఉల్లాసాన్ని ఇప్పుడు ప్రాక్టికల్‌లోకి తీసుకురావాలి. ఎప్పుడైతే మిమ్మల్ని మీరు సమర్పణ చేసేసుకుంటారో అప్పుడు సంపూర్ణంగా అవ్వటము సహజమౌతుంది. కష్టమును సహజంగా చేసుకునేందుకు సహజ సాధనము – సమర్పణ చెయ్యటము. బాబాకు ఏది కావాలంటే అది చేయించుకుంటారు. మనము నిమిత్తులము. నడిపించేవారు ఎలా నడిపిస్తే అలా మనము నడవాలి.

11. స్వయమును బాబా ముందు ఎంతగా సమర్పణ చేసుకుంటారో అంతగా బాబాకూడా పిల్లల ముందు సమర్పణ అవుతారు. ఇక తరువాత బాబా ఖజానా ఏదైతే ఉందో అది స్వతహాగనే వారిదిగా అయిపోతుంది. సమర్పణ చెయ్యటము మరియు చేయించటము – ఇదే బ్రాహ్మణుల వ్యాపారము. ఒకటేమో స్వభావ సమర్పణ, రెండవది దేహ అభిమాన సమర్పణ, మూడవది సంబంధాల సమర్పణ. దేహము అనగా కర్మేంద్రియాల ఆకర్షణను సమర్పించటము. ఎప్పుడైతే ఇటువంటి సమర్పణ సమారోహము జరుగుతుందో అప్పుడు సంపూర్ణమూర్తి యొక్క సాక్షాత్కారము జరుగుతుంది మరియు సంపూర్ణ సౌభాగ్యము ప్రాప్తిస్తుంది, శ్రేష్ఠ భాగ్యమనే వరకట్నము లభిస్తుంది.

12. సంకల్పాలకు బ్రేక్ వేసేందుకు ముఖ్య సాధనము – ఏ కార్యము చేసినా ఆ కార్యము చేసేముందు మొదటగా ఇలా ఆలోచించండి – నేను ఏ కార్యమునైతే చెయ్యబోతున్నానో అది బాప్‌దాదా కార్యమేనా? నేను నిమిత్తము. కార్యము సమాప్తమైనప్పుడు, యజ్ఞ సమాప్తి సమయములో ఏవిధంగా ఆహుతిని వేస్తారో, అదేవిధంగా ఏ కర్తవ్యమునైతే చేసానో మరియు దాని పరిణామమేదైతే వచ్చిందో దానినంతా బాబాకు సమర్పణ(స్వాహా) చేసేసెయ్యండి, ఇతర మరే సంకల్పమూ లేదు.

13. సమర్పణయొక్క విశాల రూపము 1. తమ ప్రతి సంకల్పము సమర్పణము 2. ప్రతి క్షణము సమర్పణము అనగా సమయము సమర్పణము, 3. కర్మకూడా సమర్పణము 4. సంబంధాలు–సంపత్తి ఏవైతే ఉన్నాయో అవికూడా సమర్పణము. వీటిలో లౌకిక సంబంధాలు కూడా వస్తాయి. కానీ ఈ ఆత్మ మరియు శరీరముయొక్క సంబంధాలు ఏవైతే ఉన్నాయో వాటిని కూడా సమర్పణము.

14. వినాశీ సంపదను సమర్పణ చెయ్యటము, ఇదేమంత పెద్ద విషయము కాదు కానీ సుఖము, శాంతి, పవిత్రత, ప్రేమ, ఆనందముల ప్రాప్తి అనే అలౌకిక సంపద, జన్మసిద్ధ అధికార సంబంధములో ఏదైతే ఉందో ప్రాప్తిస్తుందో దానిని కూడా ఇతర ఆత్మల సేవలో సమర్పణ చేసేసెయ్యండి. బ్రహ్మాబాబా పిల్లల శాంతిలోనే స్వ శాంతి ఉందని భావించారు. అలా మీరు ఇతర ఆత్మలకు శాంతిని ఇవ్వటమే మీ శాంతిగా భావించండి. ఈశ్వరీయ సంపదనుకూడా సమర్పణ చేసి తమ సాక్షీ స్థితిలో ఉండటము అని దీనినే అంటారు. ఇలా విశాల రూపములో సమర్పణ అయ్యే సంపూర్ణమూర్తులు మరియు సఫలతామూర్తులుగా అవుతారు.

15. సమర్పణ అవ్వటము అనగా ఆత్మీయతలో పూర్తిగా ఇమిడిపోవటము. ఏదైనా వస్తువు దేనిలోనైనా కలిసిపోయినట్లయితే సమానంగా అయిపోతుంది, అలా కలిసిపోవటము అనగా సమానంగా అయిపోవటము. కనుక ఆత్మీయతలో ఎంతగా మునిగిపోతారో అంతగానే సమానతామూర్తులుగా అవుతారు. ఎవరికైనా ఏదైనా వస్తువును ఇచ్చినప్పుడు దానిపై వారి అధికారము మరియు ఇతరుల అధికారము సమాప్తమైపోతుంది. ఒకవేళ ఇతరులెవరైనా అధికారము చూపించినట్లయితే దీనిని నేను సమర్పించేసాను అని అంటారు. ఎవరైతే ఆలోచించి–ఆలోచించి సమర్పణ అవుతారో దాని రిజల్టుగా ఇప్పుడు కూడా వారి పురుషార్థములో అదే ఆలోచన ఉంటుంది అనగా వ్యర్థ సంకల్పాలు విఘ్నరూపకంగా అవుతాయి.

16. ఈ దేహభానమును అర్పణ చెయ్యటంద్వారా నాది అన్న భావము కూడా తొలగిపోతుంది కనుక ఆకర్షణ కూడా తొలగిపోతుంది. ఇక వారు సదా యోగయుక్తులుగా మరియు బంధనముక్తులుగా అయిపోతారు. యోగయుక్తము అనగా దాని అర్థమే – దేహ ఆకర్షణ బంధనాల నుండికూడా విముక్తము. ఎప్పుడైతే దేహ బంధనాలనుండి విముక్తులైపోతారో అప్పుడిక సర్వ బంధనముక్తులుగా అవ్వనే అవుతారు.

# “నేను ఆత్మను, సదా ఈ శరీరమునుండి వేరుగా ఉన్నాను, శరీరములో ప్రవేశించి కర్మ చెయ్యండి మరియు అతీతులుగా అవ్వండి” (గుల్జార్‌దాది) 14-7-13

నేను ఆత్మను, ఈ శరీరానికి యజమానిని. ఎప్పుడు కావాలంటే అప్పుడు ఈ శరీరములో ప్రవేశించండి, ఇందుకొరకు ఈ అభ్యాసము చెయ్యాలి – నేను ఆత్మను, ఈ శరీరమునుండి అతీతంగా ఉన్నాను, కర్మేంద్రియాలు వేరు మరియు ఆత్మ వేరు. ఈ కర్మేంద్రియాలు ఎలా ఉన్నాయో అలా ఈ కర్మేంద్రియాలకు ఆత్మనైన నేను యజమానిని – అన్న ఈ స్మృతిని ఉంచుకోవాలి. ఆత్మనైను నేను వీటికి యజమానిని. శరీరము నాది, నేను శరీరానికి యజమానిని. ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎలా కావాలంటే అలా శరీరాన్ని నడిపించే ఆత్మను కనుక ఆత్మ మరియు శరీరము అనేవి రెండు వేరువేరు అయినవి. నేను ఆత్మను, పరంధామ నివాసీ జ్యోతి స్వరూపమును. ఎప్పుడు కావాలంటే అప్పుడు ఈ శరీరములో ప్రవేశిస్తాను. ఎప్పుడు కావాలంటే అప్పుడు ఈ శరీరాన్ని వదిలి పరంధామములోకి పోగలను మరియు పోతాను – ఈ అభ్యాసమును మనము శరీరములో ఉంటూనే మధ్యమధ్యలో చేస్తుండాలి. శరీరములో ఉన్నా కూడా శరీరభానము నుండి భిన్నము, శరీరభానములో ఉండకండి. శరీరభానములో ఉండటంద్వారా నేను ఎవరిని అన్న వాస్తవమును మర్చిపోతారు కనుక నేను ఆత్మను మరియు ఈ శరీరములో ప్రవేశిస్తాను అన్న దీనిని నేర్పించేందుకు మనకు బాబా – ఆత్మనైన నేను వేరుగా ఉన్నాను, ఎప్పుడు కావాలంటే అప్పుడు ఈ శరీరములో వస్తాను మరియు ఎప్పుడు వద్దనుకుంటే అప్పుడు ఈ శరీరమునుండి అతీతమైన ఆత్మ రూపములో ఉంటాను అన్న పాఠాన్ని చదివిస్తున్నారు. కనుక మనము యోగములో కూర్చున్నప్పుడు ఆత్మ రూపములో అందరూ శరీరభానమునుండి వేరై నేను ఆత్మను, అన్న ఈ స్మృతిలో కూర్చోవాలి. దీనిద్వారా శరీరము వేరు మరియు ఆత్మనైన నేను వేరు అన్న ఈ ప్రాక్టీస్ అవుతుంది. ఆత్మనైన నేను ఎప్పుడైతే ఈ శరీరములో ప్రవేశిస్తానో దాని రూపము మాట్లాడేదిగా, నడిచేదానిగా అవుతుంది. శరీరములోకి ఆత్మ ఎప్పటివరకైతే రాదో అప్పటివరకు అది మాట్లాడలేదు, నడవలేదు. కనుక ఇప్పుడు మనము – ఆత్మనైన నేను శరీరధారిని, శరీరాన్ని ధారణ చేసాను కనుక శరీరధారిని కనుక శరీరము ద్వారా వినగలను కూడా, మాట్లాడగలను కూడా, నడవగలను కూడా అన్న ఈ అభ్యాసమును చేద్దాము. ఆత్మ ప్రవేశించటం ద్వారా శరీరములో ఈ శక్తి వస్తుంది, లేనట్లయితే వీటన్నింటి నుండి అతీతంగా, వేరుగా ఉన్నట్లయితే అతీతము. శరీరములోకి వచ్చినప్పుడే మాట్లాడుతుంది కూడా, నడుస్తుంది కూడా, ఈ అభ్యాసము కూడా మనము చేస్తూ ఉండాలి. మొదట మౌనంగా ఉంటాము, ఇప్పుడు మరల మాట్లాడేందుకు ప్రవేశించినప్పుడు ఇక మాట్లాడగలము. ఎంత సమయము మాట్లాడాలనుకుంటే, ఎంత సమయము ఎందుకంటే ఈ కర్మేంద్రియాలు ఏవైతే ఉన్నాయో, ఇవి మాట్లాడే, నడిచే పనులు చేసేవి కానీ ఎప్పుడైతే శరీరమును తోడుగా తీసుకుంటుందో అప్పుడే మాట్లాడగలదు లేక ఏదైనా చెయ్యగలదు. కనుక ఆత్మలైన మనము ఈ కర్మేంద్రియాల ఆధారముతో ఎప్పుడైతే ప్రవేశము చేస్తామో, ఆత్మ కర్మేంద్రియాల ఆధారముతో మాట్లాడుతుంది కూడా, నడుస్తుంది కూడా, అన్నింటినీ చేస్తుంది. ఇకపోతే ఆత్మ ఉండే స్థానమేదైతే ఉందో అది శాంతిమయమైనది. రెండింటి సహయోగముతోనే కర్మ చెయ్యగలదు. ఆత్మ శరీరములో ప్రవేశిస్తుంది మరియు శరీరము వేరైనది, పంచతత్వాలతో తయారైనది, అప్పుడే ఆత్మలమైన మన ప్రవేశము జరుగుతుంది.

కనుక మనము ఎవరము మరియు శరీరములోకి ఎలా వస్తాము? శరీరములోకి వచ్చిన తరువాతనే అందులోకి మాట్లాడేందుకు, వినేందుకు శక్తి వస్తుంది. నోరు ఉన్నది మాట్లాడేందుకు. చెవులు ఉన్నది వినేందుకు ప్రతి కర్మేంద్రియమునకూ దాని పని దానికుంది. కనుక ప్రతి కార్యమును చేస్తూ కూడా నేను ఎవరిని అన్నదానిని మర్చిపోకూడదు. కనుక ఎప్పుడు కావాలంటే అప్పుడు ప్రవేశించి మాట్లాడాలి, ఎప్పుడు కావాలంటే అప్పుడు సైలెన్స్‌లో ఉండాలి. ఈ రెండు అనుభవాలూ అవుతూ ఉంటాయి.

2. నేటి సమయానుసారంగా, ఇప్పుడు ఏ సమయమైతే నడుస్తుందో ఇందులో ప్రతి ఆత్మా తన ధారణలపై, తన కర్మలపై అటెన్షన్ ఎక్కువగా ఇవ్వాలి అని బాబా మనకు సూచిస్తారు. నలువైపులా ఎంతగా టెన్షన్ ఉన్నాగానీ మనము మనపై పూర్తిగా అటెన్షన్ పెట్టాలి ఎందుకంటే బాబా మురళిలో మనకు ప్రతిరోజూ ఏదో ఒక విషయముపై అటెన్షన్ ఇప్పిస్తారు. కనుక ప్రతి ఒక్కరూ తమ ధారణలపై ఇంతటి అటెన్షన్ పెట్టాలి, దీనివలన కొద్ది సమయములో చాలానే పొందగలరు. మేము గమనించాము, ప్రతి ఒక్కరికీ తమ జీవితముపై చాలా అటెన్షన్ ఉంది మరియు అటెన్షన్ ఇవ్వటం ద్వారా ప్రతి ఒక్కరి స్థితి కూడా చాలా మంచిగా నిశ్చింతగా అవుతూ ఉంది ఎందుకంటే ఇప్పటి సమయము ఎటువంటిదంటే ఎవరైతే తమపై తాము స్వయం అటెన్షన్ ఉంచుకోవాలనుకుంటారో, అటెన్షన్ ఇవ్వటంద్వారా వారికి ఎల్లప్పుడు తమ జీవితములో లక్ష్యము ఏదైతే ఉందో అది చాలా స్పష్టరీతిలో కనిపిస్తుంది.

# ప్రకాశమణిదాదీగారి అమృతవచనాలు

1. మనమందరము రాజయోగులము, మరి రాజయోగుల లక్ష్యము మరియు లక్షణము ఏంటి? యోగులైన మన లక్షణము నిరంతరము బాబా గుర్తు రావాలి, దానితోపాటు ఉన్న లక్ష్యము మనము బాబా సమానంగా కర్మాతీతులుగా అవ్వాలి. మనము కర్మాతీతులుగా అవ్వాలంటే

ఏ లక్షణము ఉండాలి? ఈ లక్షణము మన సంస్కారాలలో ప్రాక్టికల్‌గా కనిపించాలి. యోగి స్థితి సదా ఏకరసంగా ఉండాలి. ఏకరసుల లక్షణము యొక్క గాయనము – "నిందా-స్తుతి, మాన-అవమానాలు, సుఖ-దుఃఖాలలో సమానస్థితి". దీని గుహ్యతను బాబా అనేకసార్లు అర్థం చేయించారు. నిందాస్తుతి, మానావమానాలు, జయపరాజయాలు అన్నింటిలో సమానంగా ఉండాలి. మరి నేను అటువంటి సమాన స్థితిలో నిరంతరము ఏకరసంగా ఉన్నానా అన్నదానిని చూసుకోవాలి. నాది సదా ఏకరసస్థితి ఉండాలి, ఒకే బ్యాలెన్స్‌లో ఉండాలి అన్నదానిలో ఫుల్ అటెన్షన్ ఉండాలి ఎందుకంటే మొత్తము రోజంతటిలో అనేకానేక విషయాలు ఎదురుగా వస్తుంటాయి. ఎవరికైతే దేహభానము యొక్క వైరాగ్యము ఉంటుందో అప్పుడే ఏకరసస్థితి ఉంటుంది అని బాబా అంటారు. యోగి యొక్క రెండవ గాయనము – స్థితి అచలంగా ఉండాలి. స్థిరంగా అనగా ఏవిధమైనటువంటి చంచలత ఉండకూడదు. స్థితి అలజడిలోకి రాకూడదు. సంస్కారములోగానీ, స్వభావములోగానీ ఎందులోనూ అలజడి ఉండకూడదు, చంచలత ఉండకూడదు, అటువంటివారినే అచలురు అని అంటారు. యోగి అనగా సదా స్థిరము-దృఢము. కనుక మనము స్వయాన్ని ఇలా చూసుకోవాలి – నేను అన్నిరకాలుగా ప్రతి క్షణము, ప్రతి స్థితిలో అచలంగా ఉన్నానా? నన్ను ఎవ్వరూ అలజడిలోకి తీసుకురావటం లేదు కదా? నేను ఎవరి కారణంగానైనా అలజడిలోకి రావటం లేదు కదా? ప్రతి సమయము అలజడులు వస్తూనే ఉంటాయి, ప్రతిరోజులోని లిస్ట్‌లో అలజడులైతే అనేకం వస్తూనే ఉంటాయి, ఒకవేళ మొత్తము రోజంతటి దినచర్య చూసినట్లయితే ప్రతిరోజూ 100 పరీక్షలు వస్తుంటాయి. ప్రతి క్షణము, ప్రతి నిముషము, ప్రతి గంట నేను అచలస్థితిలో స్థితియై ఏకరసంగా ఉండాలి! మీ అచలస్థితిలో ఉంటూ అన్నింటినీ ఎదుర్కొంటూ అందరికీ జవాబునివ్వాలి. ఇంతగా నేను స్థిరంగా ఉంటానా అన్నది చూసుకోవాలి. స్థిరము అనగా నిశ్చింత చక్రవర్తి, తమ స్థితిలో స్థిరత్వము, నిశ్చింతత. అనేక విషయాల చింత ఉన్నా కూడా నేను నిశ్చింతగా ఉంటాను. ఎందుకని? బాబా, డ్రామా.....బిందువు ఎదురుగా ఉంది. మనము స్థిరంగా-దృఢంగా ఉండేందుకు ఇదే ఏకమాత్ర సాధనము. యోగి లక్షణము వీటన్నింటికంటే కూడా పెద్దది, అచల్, అడోల్, అఖండ్. అఖండము అనగా ఏమాత్రము కొంచెము కూడా ఖండితముగా ఉండకూడదు. ఉన్నదైతే అనేక స్వభావ-సంస్కారాలు, సమయ-సాధనాలు అన్నీ ప్రతి క్షణము ఖండితము చేసేవే, కానీ యోగినైన నేను అఖండముగా ఉన్నానా? నేను ఖండితము కాలేదు కదా? నా స్థితి ఖండితముగా ఉండకూడదు. ఇవన్నీ అనంతమైన వైరాగ్య స్థితియొక్క లక్షణాలుగా ఉంటాయి, కష్టముతో కూడుకున్నవి కావు. కేవలము ఏ లక్ష్యము ఉండాలంటే నేను బాబాకు చెందిన రాజయోగిని, బాబా భుజాన్ని లేక ఇంకేమన్నా చెప్పండి. బాబా ఎప్పుడన్నా ఖండితులయ్యారా? బాబా ఎదురుగా ఏ సమస్య రాలేదు! ఒక్క క్షణమైనా, లేక ఒక్క క్షణమైనా మనము ఎప్పుడైనా బాబాను అలజడిలో చూసామా? ఖండితులయ్యారా? సాకారములో బాబా ఇలా ప్రత్యక్షంగా మన ఎదురుగా ఉదాహరణగా ఉన్నప్పుడు మరి మనమెందుకు అలా ఉండకూడదు? రకరకాల విషయాలు వస్తుంటాయి, ఏం చేసేది, వీరు ఇలా అయ్యారు, 100 రకాలు అని అన్నారు కదా, 100 కాదు, 1000 రకాలు. బ్రహ్మకు కూడా సహస్ర భుజాలు ఉన్నాయి, సహస్ర భుజాలు అంటేనే సహస్ర స్వభావాలు కదా. కానీ బ్రహ్మ అయితే వారిని తన భుజాలుగా చేసుకున్నారు కదా. వీరందరూ నా భుజాలు.

2. మనము బాబాకు ఆజ్ఞాకారులము, కుడి భుజాలము. బాబా అయితే సూచననిస్తారు.ప్రతి ఒక్కరూ తమను తాము ఇలా ప్రశ్నించుకోవాలి, మాట్లాడుకోవాలి – నిజంగా నేను బాబాకు ఆజ్ఞాకారి అయిన, విధేయత కలిగిన సంతాన్నేనా? ఎప్పుడూ ఏ ఆజ్ఞనూ ఉల్లంఘించలేదు కదా?

3. బాబా మన బుద్ధిని తెరిచేందుకు ఎన్ని శిక్షణలను ఇస్తారు! కర్మలకు శిక్షలు లభిస్తాయని మొదట్లో విన్నాను. సంకల్పములోకి వచ్చిందంటే దానిని లోపలే సమాప్తము చెయ్యండి కానీ పిల్లలూ, సంకల్పాలకు కూడా శిక్షలు ఉంటాయి అని ఇప్పుడు బాబా అంటారు. సంకల్పమునకు కూడా శిక్షలు ఉంటాయని మాకు అనుభవముంది. ఒకవేళ శుద్ధ సంకల్పము, శ్రేష్ఠ సంకల్పముల సంతోషము ఉన్నట్లయితే ప్రైజ్ దొరుకుతుంది. ఎవరైనా ఏ విషయములోనైనా మంచి మార్కులు సంపాదించుకున్నట్లయితే ప్రైజ్ లభిస్తుంది. శ్రేష్ఠ సంకల్పాలను నడిపిస్తూ పోండి, వ్యర్థాన్ని రానివ్వనట్లయితే బాబా వద్ద ప్రైజ్ జమ అవుతుంది. వీరు సదా సంతోషపు ఊయలలో ఊగాలి అని అంటారు. లోపల నుండి బాబా స్వయం సహాయము చేస్తారు. ఏ విషయము

వచ్చినా కూడా దానిని ఫీల్ చెయ్యనివ్వరు. ఎవరైనా ఏదైనా అన్నాకూడా వినిపించకూడదు. ఇప్పుడు వ్యర్థ సంకల్పాలకు శిక్ష ఉంటుంది, లోపలనుండి దుఃఖము అనుభవమవుతూ ఉంటుంది, అనుమానాలు వస్తుంటాయి. ఎందుకైంది అని అనుమానంతో సంకల్పము ప్రారంభమవుతుంది. డ్రామా ఎక్యురేట్‌గా తయారై ఉంది. మీ జీవితాన్ని వజ్రతుల్యంగా చేసుకోండి. వీరు ఇలా ఎందుకు చేస్తారు అన్నదానిలోకి పోకండి. లా ను చేతిలోకి తీసుకోకండి, బాబా కూర్చుని ఉన్నారు. మీరు యజ్ఞములో ఏదైనా చేసినట్లయితే బాబా రిటర్న్ ఇస్తారు. సఫలము చెయ్యనట్లయితే బాబానే వాటినుండి విముక్తులుగా చేస్తారు. బాబా, మీరు ఈ కర్మల గుహ్య గతిని అర్థం చేయించారు, థ్యాంక్స్ బాబా. నేను వికర్మల ఖాతాను సమాప్తము చేసుకుని శ్రేష్ఠ కర్మల ఖాతాను జమ చేసుకోవాలి. ఏం చేస్తారు, ఎంత చేస్తారు, వీటిలో బుద్ధిని పెట్టడము అనగా మీ బుద్ధిని పాడుచేసుకోవటము. అప్పుడు బుద్ధిలో బాబా చెప్పే సత్యమైన విషయాలు కూర్చోవు. ఇదే శిక్ష. జ్ఞానములో నాకు ఇంట్రస్ట్ లేదు అని అంటారు – ఇది కూడా శిక్ష. ఎవరైతే సంతోషములో నాట్యము చేస్తూ ఉండేవారో వారు సంతోషములో నాట్యము చెయ్యటము ఆగిపోతుంది. ఆవలింతలు, నిద్ర వస్తుంటాయి, మురళి పూర్తయిపోతే నేను ఇక్కడనుండి పరిగెత్తిపోతాను – ఇదే శిక్ష

4. తలనొప్పిగా ఉందంటే తప్పకుండా సమ్‌థింగ్ రాంగ్. తలను మంచిగా ఉంచుకోవాలి. ఆ నొప్పిని సంభాళించుకోగలరు, ఈ నొప్పిని సంభాళించుకోలేరు. రెండవది, కాళ్ళు–చేతులలో నొప్పిరావటము, ఇందులో కన్నీళ్ళు రాకూడదు. తలనొప్పిగా ఉన్నట్లయితే, యోగము కుదరకపోతే, అలజడి కలుగుతూ ఉంటే దుఃఖముతో కూడిన కన్నీళ్ళు వస్తాయి. ఈ అలజడియే శిక్ష. ఏదైనా కాస్త లెక్కాచారము ఉన్నట్లయితే సమాప్తమైపోతుంది, ఇదేమంత పెద్ద విషయము కాదు. ఆట. మనము పాస్ విత్ ఆనర్‌లుగా అవ్వాలి, ప్రతి విషయములో పాస్ అయిపోయాము, ఇక చింతన దేనికి? పాడైపోయిన వారిని మంచిగా తీర్చిదిద్దేందుకు బాబా కూర్చుని ఉన్నారు, చెడిపోయారని మీరెందుకు అంటారు! మనము మంచిగా అయినట్లయితే ప్రపంచము మంచిగా అవుతుంది. మనము ప్రేరణ నిచ్చేందుకు యోగ్యులుగా అవ్వాలి, సాధారణ కర్మ చెయ్యకూడదు. చాలా మంచిగా, అలసిపోకుండా, స్నేహము మరియు సత్యతలతో కర్మ చెయ్యాలి. ఒకవేళ మనము అలసిపోనివారుగా అయ్యి స్నేహము మరియు సత్యతలతో కర్మ చేస్తూ ఉన్నట్లయితే ఆ కర్మ యొక్క శక్తికూడా వ్యర్థంగా ఆలోచించనివ్వదు.

5. పిల్లలూ, ఏ దేహధారినైనా గుర్తు చేసినట్లయితే అది చాలా పెద్ద తప్పు, మీరు హృదయము నుండి దిగిపోతారు అని బాబా అంటారు. ఒక్కసారి బాబా దృష్టిలోకి ఈ విషయము వచ్చిందంటే ఆజ్ఞను ధిక్కరించినవారు అని అంటారు. మనసులోని విషయము ఇతరులెవరికైనా వినిపించినట్లయితే దాని ద్వారా బాబాకు దుర్వాసన వస్తుంది. బాబాకు ఎవరైతే వినిపించాలనుకుంటారో వారు బాబా ఎదురుగా రావాలి. ఎవరికైతే బాబాకు వినిపించేది లేదో వారు బాబా ఎదురుగా ఎందుకు రావాలి! సత్యమైన మనసు కలిగినవారిని బాబా ప్రేమిస్తారు. నడుస్తూ–తిరుగుతూ ప్రియుని ఎదురుగా పెట్టుకోండి. నీతోనే కూర్చుంటాను, నీతోనే తింటాను, నీతోనే ఆత్మను రంజింపచేస్తాను. ఎవరికైతే వారితో మంచిరీతిగా మాట్లాడటము తెలుసో, వారు విదేహులుగా అయ్యి విదేహీ స్థితిలో ఉంటారు. సదా తమ జీవితాన్ని అలౌకిక జీవితంగా తయారుచేసుకుంటారు. ఇటువంటి జీవితముకొరకు ఎవరైతే లక్ష్యమును పెట్టుకుంటారో అటువంటివారిని చూసి బాబా సంతోషిస్తారు. అచ్ఛా, ఓం శాంతి.

రాజు భాయి

అందరినీ రక్షాసూత్రంలో బంధించేందుకు నిమిత్తులైన మా అలౌకిక అక్కయ్యలారా,

మీరందరూ చాలా స్నేహముతో చాలా సుందరమైన రాఖీలను వ్యక్తిగత రూపంలో నాకు పంపారు. మీకందరికీ హృదయపూర్వకమైన ఆశీర్వాదములతోపాటు రక్షాబంధన అలౌకిక పావన పర్వమునకు చాలా చాలా శుభాభినందనలు.

ప్రియమైన బాప్‌దాదా, అడ్వాన్స్‌పార్టీ వారు మరియు విశ్వ కల్యాణ సేవలో ఏక్టివ్‌గా నిమిత్తులైన దాదీలు మరియు పెద్ద అన్నయ్యల తరఫున మీరందరూ కోటి కోటి అభినందనలను స్వీకరించండి. మీ అందరి అవినాశీ స్నేహము మరియు ఆశీర్వాదాలు సదా నన్ను ఇంకా ముందుకు తీసుకుపోతూ ఉంటాయి. ఇంకా మున్ముందుకు తీసుకుపోతూ ఎగిరే కళలో ఎగిరింపచేస్తూ సంపన్నత మరియు సంపూర్ణతలనే గమ్యము వరకు చేరుస్తాయి. ఇటువంటి శుభప్రదమైన కోరికతోపాటు మీకందరికీ చాలా చాలా ప్రియస్మృతులు. బి.కె. రాజు.